

మాట్లాడుతున్న బేడబుడిగ జంగాల జేఏసీ వైస్‌చైర్మన్ చింతల యాదగిరి

## 'పల్లా 'గెలుపే లక్ష్యంగా పాటుపడాలి

**బేడబుడిగ జంగాలకు వైస్‌చైర్మన్ చింతల యాదగిరి పిలుపు**

బచ్చన్నపేట, నవంబర్ 2 : జనగామ బీఆర్ఎస్ అభ్యర్థిగా సీఎం కేసీఆర్ అండదండలతో బరిలో నిలిచిన పల్లా రాజేశ్వర్‌రెడ్డి గెలుపే లక్ష్యంగా బేడబుడిగ జంగాలు పాటుపడాలని బేడబుడిగ జంగాల జేఏసీ వైస్‌చైర్మన్ చింతల యాదగిరి పిలుపునిచ్చారు. గురువారం ఆయన బచ్చన్నపేటలో బుడిగ జంగాలను కలిసి కారు గుర్తుకు ఓటేసి పల్లాను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఇంటింటి ప్రచారం నిర్వహించి ఓట్లు అభ్యర్థించారు. సీఎం కేసీఆర్ హయాంలో దళితులు అభివృద్ధి చెందుతున్నారని అన్నారు. కాంగ్రెస్ హయాంలో దళితులను పట్టించుకున్న వారే లేరన్నారు. తిరిగి మూడోసారి అధికారంలోకి వస్తే బీఆర్ఎస్ ప్రభుత్వం దళితుల అభ్యున్నతికి మరింత కృషి చేస్తుందని తెలిపారు. ప్రతీ నియోజకవర్గంలో ఉన్న బుడిగ జంగాలను చైతన్య పరిచి ఓట్లన్నీ బీఆర్ఎస్‌కే వేసేలా చూస్తామన్నారు. సీఎం కేసీఆర్‌కు అత్యంత సన్నిహితుడైన పల్లా జనగామకు ఎమ్మెల్యే అయితే జనగామ అన్ని రంగాల్లో మరింత ప్రగతి సాధిస్తుందన్నారు. నిధులు సైతం అధికంగా తెచ్చే దమ్మున్న లీడర్ రాజేశ్వర్‌రెడ్డి అన్నారు. పల్లా గెలుపే లక్ష్యంగా కృషి చేస్తామని అన్నారు. కార్యక్రమంలో బేడబుడిగ జంగాల నాయకులు సిరిపాటి రామదాసు, తూర్పాటి యాదగిరి, చింతల కరుణాకర్, మధుకృష్ణ, ఉప్పలయ్య, విజయ్, చింతల లక్ష్మి పాల్గొన్నారు.



ఈవీఎం గోదాంను తనిఖీ చేస్తున్న కలెక్టర్ సీహెచ్ శివలింగయ్య

## ఈవీఎం గోదాంను తనిఖీ చేసిన కలెక్టర్

జనగామ చౌరస్తా, నవంబర్ 2 : కలెక్టరేట్ ఆవరణలోని ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్స్ (ఈవీఎం)ను భద్రపర్చిన గోదాంను గురువారం నెలవారీ తనిఖీల్లో భాగంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సీహెచ్ శివలింగయ్య పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన గోదాం లోపల, వెలుపల సీసీ కెమెరాల పనితీరు, విద్యుత్ సరఫరా, భద్రత, ఫైర్ సేఫ్టీ అంశాలను పరిశీలించి భద్రత సిబ్బందికి తగు సూచనలు చేశారు. ఈ తనిఖీల్లో జిల్లా సహాయ ఎన్నికల అధికారి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ సుహాసిని, జనగామ ఈఆర్వో మురళీకృష్ణ, తహసీల్దార్ మహిపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

## పీఏసీఎస్ వైస్ చైర్‌పర్సన్‌గా మద్దికుంట రాధ

బచ్చన్నపేట, నవంబర్ 2 : బచ్చన్నపేట పీఏసీఎస్ వైస్ చైర్‌పర్సన్‌గా లింగంపల్లి గ్రామ డైరెక్టర్ మద్దికుంట రాధ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. వైస్ చైర్మన్‌గా ఉన్న బేజాడి సిద్ధులు బీజేపీ పార్టీలోకి వెళ్లడంతో అతనిపై అవిశ్వాసం పెట్టి వైస్‌చైర్మన్ పదవి నుంచి తొలంగించారు. అనంతరం డీసీవో ఆదేశాల మేరకు గురువారం స్థానిక పీఏసీఎస్ కార్యాలయంలో డైరెక్టర్లతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. రాధ వైస్ చైర్మన్‌గా ఉంటానని చెప్పడంతో మిగిలిన డైరెక్టర్లు అందరూ ఏకగ్రీవంగా మద్దతు ప్రకటించి వైస్‌చైర్‌పర్సన్‌గా ఎన్నుకున్నారు. ఎన్నికల అధికారి శంకర్‌నాయక్ వైస్‌చైర్‌పర్సన్‌గా రాధ ఎన్నికైనట్లు అధికారికంగా ప్రకటించారు. చైర్మన్ పూర్ణచందర్ సహా డైరెక్టర్లు వేముల లక్ష్మణ్‌గౌడ్, దాసారం శ్రీనివాస్, యాదమ్మ, రాములు, నర్సిరెడ్డి, రాములు, ప్రభాకర్, బేజాడి సిద్ధులు, శ్యాంసుందర్‌రెడ్డి, కానుగంటి బాలచందర్, శ్రీనివాస్ పాల్గొన్నారు. రాధకు చైర్మన్ పూర్ణచందర్, సీఈవో కాశ బాలస్వామి శుభాకాంక్షలు తెలిపారు.



ఎన్నికైన మద్దికుంట రాధతో డైరెక్టర్లు



పెంబర్తిలో పల్లాకు మంగళహారతి పడుతున్న మహిళా నాయకులు, గ్రామస్తులు

# యువతకు ఉపాధి కల్పిస్తాం

- **జనగామలో ఇండస్ట్రియల్ కారిడార్ ఏర్పాటు చేస్తాం**
- **అభివృద్ధి కోసం బీఆర్ఎస్‌ను గెలిపించాలి**
- **కాంగ్రెస్, బీజేపీ మాటలు నమ్మొద్దు**
- **ఎన్నికల ప్రచారంలో బీఆర్ఎస్**
- **ఎమ్మెల్యే అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి**
- **ఊరూరా ఘన స్వాగతం పలికిన ప్రజలు, పార్టీ శ్రేణులు**

జనగామ రూరల్, నవంబర్ 2 : నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించడంతోపాటు జనగామలో ఇండస్ట్రియల్ కారిడార్ ఏర్పాటు చేసి, పెంబర్తిని పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దుతామని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని పెంబర్తి, ఎల్లంల, సిద్దెంకి, పెద్దరాంచర్ల, ఓబుల్ కేశ్వాపూర్, పసరమడ్ల, శామీర్‌పేట గ్రామాల్లో రైతుబంధు సమితి చైర్మన్, స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే, ఎన్నికల జనగామ ఇన్‌చార్జి తాటికొండ రాజయ్యతో కలిసి పల్లా రాజేశ్వర్‌రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బతుకమ్మ, కోలాటాలు, ఒగ్గుడోలు, కనకడప్పుల మోతలు, బోనాల ఆటలు మంగళహారతులతో బీఆర్ఎస్ శ్రేణులు, ప్రజలు ఘనస్వాగతం పలికారు. ఎక్కడ చూసి నా మహిళలు ముందుండి పల్లాకు ఘన స్వాగతం పలికా రు. ప్రతి గడపకూ వెళ్తూ ప్రతి ఒక్కరినీ పలకరిస్తూ అమ్మ కారు గుర్తును మరిచిపోవద్దు అని పల్లా కోరారు. ఆయా గ్రామాల్లోని ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వ హించారు. ఈ సందర్భంగా పల్లా మాట్లాడుతూ తెలం గాణలోని పల్లెలో హనుమంతుడి గుడిలేని గ్రామం లేదు, సీఎం కేసీఆర్ అమలు చేసిన సంక్షేమ పథకాలు అందుకో ని ఇల్లు లేదని అన్నారు. జనగామ యువతకు ఉపాధి కల్పించేందుకు ఇక్కడ ఇండస్ట్రియల్ కారిడార్ పార్క్ ఏర్పాటు చేస్తామన్నారు. దీంతోపాటు ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్, ఫామ్ ఆయిల్ ఇండస్ట్రీ, నర్సింగ్, పాలిటెక్నిక్ కళాశాలల నిర్మాణం చేసుకుందామన్నారు. ఇక్కడే అనేక పరిశ్రమలు నెలకొల్పేందుకు పాటుపడుతానన్నారు. కాంగ్రెస్, బీజేపీ నాయకుల మాటలు నమ్మొద్దన్నారు. వారు పరిపాలన చేస్తున్న రాష్ర్టాల్లో ఇక్కడ హామీ ఇస్తున్న పథకాలు అమలు చేసి ఇక్కడ చేస్తామంటే ఈ ప్రాంత ప్రజలు నమ్ముతారని తెలిపారు. గ్రామాల్లో సీసీరోడ్లు, కమ్యూనిటీ భవనాలు మంజూరు చేస్తామని తెలిపారు. ముస్లింలకు ఖబరిస్తాన్ నిర్మిస్తామన్నారు. ప్రభుత్వం అమలు చేసే ప్రతి సంక్షేమ పథకాన్ని అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేవిధంగా కృషి చేస్తానన్నారు. అర్హులైన వారికి డబుల్ బెడ్‌రూం ఇండ్లను మంజూరు చేస్తామన్నారు. అవసరమైన చోట మరిన్ని మంజూరు చేస్తానని ప్రజలకు హామీ ఇచ్చారు. గ్రామాల్లో క్రీడామైదానాల ఏర్పాటుకు తనవంతు సహకారం ఉంటుందన్నారు.

**జనగామ రామభాణం పల్లా : ఎమ్మెల్యే రాజయ్య**

జనగామ అభివృద్ధికి పల్లాను సీఎం కేసీఆర్ స్వయంగా ఇక్కడికి పంపించారని, గెలిపిస్తే రామభాణం మాదిరిగా అభివృద్ధి పరుగులు పెడుతుందని స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య అన్నారు. జనగామ రూపురేఖలు మార్చడానికే ఇక్కడికి కేసీఆర్ పల్లాను పంపించారని తెలిపారు. పల్లా గెలుపు జనగామ అభివృద్ధికి మలుపు అవుతుందన్నారు. పలు గ్రామాల్లో బీఆర్ఎస్ పార్టీలోకి వివిధ పార్టీల కార్యకర్తలు చేరారు. వారికి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ బాల్దె సిద్ధిలింగం, ఎంపీపీ మేకల కళింగరాజు, జడ్పీటీసీ నిమ్మతి దీపిక, మండల పార్టీ అధ్యక్షుడు బైరగోని యాదగిరిగౌడ్, మండల మహిళా విభాగం అధ్యక్షురాలు చినబోయిన రేఖ, రైతుబంధు సమితి మండల కోఆర్డినేటర్ బూరెడ్డి ప్రమోద్‌రెడ్డి, మండల సర్పంచుల, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు బొల్లం శారద, బండ లక్ష్మి, సర్పంచులు అంబాల ఆంజనేయులుగౌడ్, ఎర్ర సుజాత, ఏళ్ల సుజాత, కొమ్ము సుజాత జగదీశ్, శివరాత్రి స్వప్నారాజు, తాండ్ర స్వరూప, వివిధ గ్రామాల పార్టీ అధ్యక్షులు చినబోయిన నర్సయ్య, శ్రీను, మడిపల్లి సుధాకర్‌గౌడ్, రాజు, పరశురాములు, డానియల్, మైసాగౌడ్, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ మ్యానిఫెస్టోతో ప్రతిపక్షాల్లో వణుకు

**జడ్పీచైర్మన్ పాగాల సంపత్‌రెడ్డి**

తరిగొప్పుల, నవంబర్ 2 : బీఆర్ఎస్ మ్యానిఫెస్టోతో ప్రతిపక్షాల్లో వణుకు మొ దలైందని జడ్పీచైర్మన్ పాగాల సంపత్‌రెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రం లో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు పింగిళి జగన్మోహన్ రెడ్డి అధ్యక్షతన ఎన్నికల సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజాప్రతినిధులు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు.

కార్యక్రమంలో స్థానిక సర్పం చ్ దామెర ప్రభుదాస్, ఎంపీటీసీ అర్జుల మధుసూదన్ రెడ్డి, భూక్యా జూంలాల్‌నాయక్, తుపాకుల మంగ, బీఆర్ఎస్ అధికార ప్రతినిధి చిలివేరు లింగం, బీఆర్ఎస్ మండల కోర్డినేటర్ జొన్నగోని కిష్టయ్య, మండల నాయకులు తాళ్లపల్లి రాజేశ్వర్‌గౌడ్, ఏడెల్లి శ్రీనివాస్‌రెడ్డి, అంకం రాజారాం, ముక్కెర బుచ్చిరాజ్‌యాదవ్, నేతుల సత్తయ్య, కుర్ర మల్లయ్య, భూక్యా రవి, భూస యాదయ్య, సాయిల్ల రాజు, యూత్ అధ్యక్షుడు మాల్యాల సుధీర్, తాటికొండ ఉమాశంకర్, పందిల్ల శ్రావణ్‌కుమార్ స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.



కార్యకర్తలతో కలిసి జై తెంగాణ నినాదాలు చేస్తున్న జడ్పీచైర్మన్ పాగాల సంపత్‌రెడ్డి

## 'ఆసుపత్రిలో ప్రసవాల సంఖ్య పెంచాలి'

బచ్చన్నపేట, నవంబర్ 2 : మండల కేంద్రంలోని సీహెచ్‌సీలో ప్రసవాల సంఖ్య మరింత పెంచాలని జిల్లా ప్రోగ్రాం అధికారి లగిశెట్టి అశోక్‌కుమార్, ఆసుపత్రి సూపరింటెండెంట్ శ్రీనివాస్ సూచించారు. గురువారం మండల వైద్యాధికారి సిద్ధార్థరెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ పీహెచ్‌సీ నుంచి సీహెచ్‌సీగా అప్‌గ్రేడ్ అయ్యిందన్నారు. అప్పటి నుంచి ఆసుపత్రిలో సిబ్బంది సంఖ్య పెరిగిందన్నారు. దానికి తోడు ఓపీ సంఖ్య పెరుగాలన్నారు. మండలంలోని అన్ని గ్రామాల ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు ప్రభుత్వాసుపత్రికే ప్రసవం కోసం గర్భిణులను తీసుకురావాలన్నారు. ఎన్నికల తర్వాత మరిన్ని వసతులు కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. కార్యక్రమంలో డాక్టర్లు మహేశ్‌కుమార్, రవళి స్టెల్లా, రాము, సృజన పాల్గొన్నారు.



మాట్లాడుతున్న వైద్యులు అశోక్‌కుమార్, శ్రీనివాస్, సిద్ధార్థరెడ్డి



బొత్తలపర్రెలో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ముజామిల్

## సంక్షేమ పథకాలతో రైతన్నలకు భరోసా

**జిల్లా ప్రాథమిక వ్యవసాయ అసిస్టెంట్ రిజిస్టర్ ఎండీ ముజామిల్**

తరిగొప్పుల, నవంబర్ 2 : సంక్షేమ పథకాలతో రైతన్నలకు భరోసానిస్తున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వమేనని జిల్లా ప్రాథమిక వ్యవసాయ అసిస్టెంట్ రిజిస్టర్ ఎండీ ముజామిల్ తెలిపారు. మండల కేంద్రంతోపాటు బొత్తలపర్రె, అంకుషాపూర్, సోలిపూర్ గ్రామాల్లో వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ముజామిల్ మాట్లాడుతూ రైతుల కోసం ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపడుతోందన్నారు. మధ్య దళారులను ఆశ్రయించకుండా నేరుగా కొనుగోలు కేంద్రాల్లోనే రైతులు తమ ధాన్యాన్ని అమ్ముకుని మద్దతు ధర పొందాలన్నారు. కార్యక్రమంలో సీఈవో కొన్నె వెంకటయ్య, ఏఈవో ప్రశాంత్, రేష్మ, రైతులు భూక్యా రవి, భూక్యా శంకర్, మూడికే వీరస్వామి, నునావత్ రాజు, భిక్షపతి, బావుసింగ్, రైతులు పాల్గొన్నారు.

## వాహన తనిఖీల్లో రూ.25లక్షలు సీజ్ చేసిన పోలీసులు

జనగామ చౌరస్తా, నవంబర్ 2 : జనగామ పట్టణ కేంద్రంలోని కళ్లెం కమాన్ వద్ద గురువారం వెస్ట్‌జోన్ డీసీపీ పీ సీతారాం ఆదేశాల మేరకు పోలీసులు వాహన తనిఖీలు చేపట్టారు. హనుమకొండ జిల్లా గోపాల్‌పూర్ ఏపీజీవీబీ బ్యాంకులో క్యాషియర్‌గా విధులు నిర్వర్తిస్తున్న కల్తీ సందీప్ సరైన ధ్రువీకరణ పత్రాలు లేకుండా రూ.25లక్షల నగదును కారులో తరలిస్తున్నాడు. స్థానిక ఎస్సై సృజన్, బీఎస్ఎఫ్ సిబ్బంది పట్టుకొని సీజ్ చేసినట్లు అర్బన్ సీఐ ఎలబోయిన శ్రీనివాస్ తెలిపారు. సీజ్ చేసిన నగదును ఐటీ శాఖ అధికారులకు అప్పగించినట్లు ఆయన తెలిపారు.